హిస్సా ఇజ్జత్ హుకుమత్





# బి.సి. ఇంటలెక్చువల్స్ ఫోరం, తెలంగాణ

Regd. No. 16/2025

## ఆశయాలు & నియమావళి



**టి. చిరంజీవులు IAS(Retd.)**

చైర్మన్

బి.సి. ఇంటలెక్చువల్స్ ఫోరం.


ప్రధాన కార్యాలయము: ప్లాట్ నెం: 501, స్నేహ నిలయం, డి.డి. కాలని, బాగ్అంబర్‌పేట్ - 500 007

వివరములకు కాంటాక్ట్ నెం. 8019829333, 9014129191.

E-mail : bciftg@gmail.com, Website : www.bcif. in




## KHANDUVA

Size : Width 6 inches
(Two Sides)




## FLAG

Size : Width 17 x Height 10 inches
(Increase size according to this Dimension)

## LOGO

  

# బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం- కార్య క్రమాలు, ఆశయాలు, నిబంధనలు

తెలంగాణ రాష్ట్రంలో బీసీలు 130 కులాలతో, 2024 అధికారిక కులగణన లెక్కల ప్రకారం 56.36% అంటే సుమారు 2.06 కోట్ల సంఖ్యాబలం ఉన్నఅతి పెద్ద సామాజిక వర్గం. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, చేతివృత్తుల నుంచి సేవా రంగాల వరకు, ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మొత్తం బీసీల శ్రమపై ఆధారపడి ఉంది. కాని నిర్ణయాధికారం మాత్రం బీసీల చేతుల్లో లేదు. పాలనలో భాగస్వామ్యం లేదు. రాజ్యాధికారం లేదు. ఆర్థికంగ కూడా అంతంత మాత్రమే. ప్రభుత్వ రాయితీల మీద ఆధారపడి బ్రతికే దౌర్భాగ్య పరిస్థితే. ఇది యాదృచ్ఛికం కాదు, ఇదివేల సంవత్సరాలుగా కొన సాగుతున్న చారిత్రక దోపిడీ, వ్యవస్థాగత నిర్మాణాత్మక అన్యాయం. ఈ అన్యాయాన్ని ప్రశ్నించడానికి, బీసీలను ఆలోచనాత్మకంగా, రాజకీయంగా చైతన్యవంతులను చేయడానికి, సంఘటితం చేయడానికి ఒక సైద్ధాంతిక వేదిక అవసరం. అదే అవసరం నుంచి పుట్టిందే బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం (BC Intellectuals Forum).

ఈ ఏర్పాటు ఒక చారిత్రక అవసరం. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వివిధ బీసీ సంఘాలను సమన్వయపరిచి, వారికి కావలసిన బీసీ భావజాలాన్ని, సైద్ధాంతిక మార్గదర్శకత్వాన్ని, రాజకీయ దిశను అందించాలనే ఉద్దేశంతో జూలై 30, 2024న బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటైంది. ఇది కేవలం ఒక సంఘం కాదు. ఇది ఒక ఆలోచనా కేంద్రం. ఇది ఒక బీసీ సిద్ధాంత వేదిక. ఇది ఒక రాజకీయ శిక్షణ పీఠం.

**ఆశయాలు – లక్ష్యాలు – నిబంధనావళి (Organisation Manual / Bye-Laws - Draft)**

## I. సంస్థ పేరు, స్వరూపం

1. సంస్థ పేరు – బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం (Backward Classes Intellectuals Forum -- BCIF).
2. సంస్థ స్వరూపం–ఈ సంస్థ ఏ రాజకీయ పార్టీ తో సంబంధం లేకుండ, లాభాపేక్షలేని స్వచ్ఛంద, సామాజిక–ఆలోచనా సంస్థగా పనిచేస్తుంది. రాజ్యాంగ పరిధిలో, శాంతియుత మార్గాల్లో సామాజిక న్యాయం, బీసీ హక్కుల సాధన కోసం పనిచేస్తుంది.
3. కార్యస్థానం: ఫ్లాట్ నం.501, స్నేహనిలయం, డీ.డి. కాలనీ, అంబర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
4. సంస్థ పరిధి–భారత దేశం మొత్తం.
5. జెండా–సంస్థ జెండా యొక్క పరిమాణం (పొడవు–వెడల్పు) రంగులు/గుర్తు/చిహ్నం/నినాదాలు ఈ నిబంధనావళికి అనుబంధంగా పొందుపరచబడతాయి.

## II. సంస్థ ఆశయాలు (Aims & Objects)

1. తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన కులాలను చైతన్యపరచేందుకు అవసరమైన భావజాల వ్యాప్తి కార్యక్రమాలను నిర్వహించడం, బీసీలను ఆలోచనాత్మకంగా రాజకీయంగా చైతన్యవంతులను చేయడము, సంఘటితం చేయడము, బీసీ వాదం, బీసీ నాదం పెంపొందించటం, అంతిమముగా బీసీల రాజ్యాధికారం సాధించటం.
2. బీసీలకు వారి హక్కులు, అవకాశాలు, సమస్యలపై అవగాహన కల్పించుటకు కాలానుగుణంగా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించుట, ఒక శిక్షణ వేదిక , కేంద్రంగ రూపొందటం.
3. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను శాంతియుతంగా, రాజ్యాంగ పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయడం.
4. అన్ని బీసీ కులాలకు విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం.
5. రాష్ట్రంలో వివిధ పేర్లతో పనిచేస్తున్న బీసీ సంస్థల మధ్య వారధిగా వ్యవహరిస్తూ ఐక్యత సాధించేందుకు కృషి చేయడం.
6. బీసీ సమస్యలపై శాస్త్రీయ అధ్యయనాలు చేసి, కార్యాచరణాత్మక పరిష్కారాలను సూచించడం.

7. బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా వనరులు సమానంగా అందేలా, ప్రభుత్వ పథకాలు రూపొందేలా ఉద్యమించడం.
8. బీసీ మేధావుల మార్గదర్శకత్వంలో వివిధ విభాగాల (కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగి మొ॥) సంస్థలను ఏర్పాటు చేయడం.
9. పై ఆశయాల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు, సదస్సులు, ఉద్యమాలు నిర్వహించడం.
10. బి.సి ల హక్కుల కోసం వివిధ న్యాయ స్థానాలలో న్యాయ పోరాటం చేయడం

### III. సంస్థ లక్ష్యాలు (Goals)

1. తెలంగాణలో అన్ని రంగాల్లో సామాజిక న్యాయం సాధించడం, విద్య, ఉద్యోగ, రాజకీయ, స్థానిక సంస్థలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌ల కొరకు పోరాటం చేయటం.
2. శాసన, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థల్లో బీసీలకు తగిన ప్రతినిధిత్వం సాధించేందుకు ఉద్యమించడం.
3. ఆర్థిక రంగంలో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం వాటా సాధించడం కోసం పోరాటం చేయడం.
4. బీసీలను రాజకీయ నాయకత్వం పెంపొందించటం, రాజ్యాధికారానికి తీసుకువచ్చే దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయడం.
5. అంతిమముగా రాజ్యాధికారం సాధించటం, అవసరమైతే ప్రత్యేకముగా రాజకీయ పార్టీ ని ఏర్పాటు చేయడం.

### IV. సంస్థాగత నిర్మాణం కమిటీలు – స్థాయిలు

1. రాష్ట్ర స్థాయి కమిటీ – EC
2. జిల్లా స్థాయి కమిటీ – ప్రతి జిల్లాకు 1 చీఫ్ కన్వీనర్, మరో 5 కన్వీనర్లు మొత్తం (6) ఉంటారు. సాధ్యమైనంత వరకు అన్ని సామజిక వర్గాలు, నియోజక వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుంది. చీఫ్ కన్వీనర్ అందరిని సమన్వయం చేస్తారు.
3. నియోజకవర్గ స్థాయి కమిటీ నియోజకవర్గ స్థాయి ప్రతి నియోజకవర్గానికి 1 చీఫ్ కన్వీనర్, 5 కన్వీనర్లు. చీఫ్ కన్వీనర్ అందరిని సమన్వయం చేస్తారు.
4. మండల స్థాయి కమిటీ – ప్రతి మండలానికి 1 చీఫ్ కన్వీనర్, మరో 5 కన్వీనర్లు.
5. గ్రామ స్థాయి కమిటీ – ప్రతి గ్రామపంచాయతీకి ఒక చీఫ్ కన్వీనర్ ఉంటారు, కులానికి ఒక కన్వినర్‌తొ కలిపి మండల చీఫ్ కన్వీనర్‌కు నివేదిక చేస్తారు.
6. పట్టణ స్థాయి కమిటీ–మున్సిపాలిటీ స్థాయి–ప్రతి మున్సిపాలిటీకి ఒక చీఫ్ మున్సిపల్ కన్వీనర్ కన్వీనర మరో 6 కన్వీనర్లు ఉంటారు, వీరు వార్డ్ లను సమన్వయము చేసుకుంటూ మున్సిపల్ చీఫ్ కన్వీనర్ కు రిపోర్ట్ చేస్తారు. మున్సిపల్ చీఫ్ కన్వీనర్ నియోజక చీఫ్ కన్వీనర్‌తో కలసి పని చేస్తూ జిల్లా కన్వీనర్‌కు రిపోర్ట్ చేస్తారు.
7. వార్డు స్థాయి కమిటీ–ప్రతి వార్డుకు 1 వార్డ్ కన్వీనర్ (చీఫ్) మరో 6 మంది సభ్యులు కన్వీనర్‌లుగా పనిచేస్తారు.
8. కమిటీ సభ్యుల ఎన్నిక "ప్రజాస్వామ్య పద్ధతి"లో "కాల పరిమితి నిర్ణయం"తో సంస్థ నియమించిన ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో జరుగుతుంది.
9. విధులు & బాధ్యతలు– ప్రతి స్థాయి కమిటీ విధులు, బాధ్యతలు వేరు నిబంధనల ద్వారా నిర్ణయించబడతాయి.

### V. సభ్యత్వం

I. **సభ్యత్వ అర్హతలు**

"సంస్థ ఆశయాలను అంగీకరించాలి" రాజ్యాంగ విలువలపై విశ్వాసం కలిగి ఉండాలి. వయస్సు 21 సంవత్సరాల పైబడి ఉండాలి, ఏ రాజకీయ పార్టీలలో అలాగే ఇతర బీసీ / బహుజన సంఘాలలో సభ్యత్వం ఉండకూడదు.

II) **సభ్యత్వ రకాలు**

- సాధారణ సభ్యుడు – రుసుము 100/ Rs.
- క్రియాశీల సభ్యుడు –రుసుము 500/ Rs.

III) రిన్యువల్ సభ్యత్వం3 సంవత్సరాల కోక సారి లేదా నిర్ణీత కాలానికి రిన్యువల్ చేయాలి.

## VI. మహాసభలు & సమావేశాలు

1. సాధారణ మహాసభ – 3 సంవత్సరాలకు ఒక సారి, మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడతాయి, నియోజకవర్గ, మండల, జిల్లా స్థాయి మహాసభల తర్వాతే రాష్ట్ర స్థాయి సభ జరుగుతుంది. పాల్గొనేవారు గ్రామ/వార్డ్ స్థాయి నుంచి ప్రతి 15 మందిలో ఒకరు ప్రతినిధిగా మండల మహాసభలో పాల్గొంటారు. రాష్ట్ర కమిటి నిర్ణయముతో ప్రత్యేక ఆహ్వానితులను కూడా పిలువ వచ్చును.
2. ప్రత్యేక మహాసభ – అవసరాన్ని బట్టి
3. ప్లీనరీ సమావేశాలు – అంశాలపై చర్చ కోసం మహాసభల్లో ప్రతినిధులు, ఆహ్వానితులు పాల్గొంటారు.

## VII. అనుబంధ సంస్థలు

సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసే అనుబంధ సంఘాలను ఏర్పాటు చేయవచ్చు. మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు, వ్యవసాయ/పారిశ్రామిక/దినసరి శ్రామికుల, సాంస్కృతిక మొదలగు అనుబంధ సంస్థలు ఏర్పాటు చేయవచ్చును.

## VIII. క్రమశిక్షణ

సంస్థ నియమావళిని ఉల్లంఘించిన సభ్యులపై హెచ్చరిక, సస్పెన్షన్ లేదా సభ్యత్వ రద్దు చర్యలు తీసుకోవచ్చు.

## IX. నిధులు & ఆడిట్

సభ్యత్వ ఫీజులు, విరాళాలు, ప్రచురణలు, కార్యక్రమాల ద్వారా వచ్చిన ఆదాయం ప్రతి సంవత్సరం ఆడిట్ రిపోర్ట్ తప్పనిసరి.

## X. క్రమశిక్షణ కమిటీ ఆర్టికల్ 1

1. సంస్థలో క్రమశిక్షణ పరిరక్షణ కోసం క్రమశిక్షణ కమిటీ ఏర్పాటు చేయబడుతుంది.
2. ఈ కమిటీ సంస్థ నియమావళి ఆధారంగా పనిచేస్తుంది.
3. కమిటీ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలి.

### ఆర్టికల్ 2 : కమిటీ నిర్మాణం

1. కమిటీ మొత్తం 5 మంది సభ్యులతో ఉంటుంది. చైర్మన్ – 1, సభ్యులు – 4.
2. కనీసం ఒకరు న్యాయ / పరిపాలనా అవగాహన కలిగినవారు, ఒకరు మహిళ సభ్యురాలు (అందుబాటులో ఉంటే తప్పనిసరి)
3. కమిటీ సభ్యులు క్రియాశీల రాజకీయ ప్రయోజనాల నుంచి దూరంగా ఉండాలి.

### ఆర్టికల్ – 3 : పదవీ కాలం

1. కమిటీ సభ్యుల పదవీ కాలం 3 సంవత్సరాలు.
2. అవసరమైతే మహాసభ ఆమోదంతో పదవీ కాలాన్ని పొడిగించవచ్చు.
3. తీవ్రమైన కారణాలుంటే కమిటీ సభ్యుడిని తొలగించవచ్చు.

### ఆర్టికల్ – 4 : అధికార పరిధి క్రమశిక్షణ కమిటీకి కింది అంశాలపై విచారణ చేసే అధికారం ఉంటుంది:

1. నైతిక నియమావళి ఉల్లంఘనలు
2. సంస్థ పేరు, చిహ్నం దుర్వినియోగం
3. ఆర్థిక అవకతవకలు
4. ద్వేషపూరిత, విభజనాత్మక వ్యాఖ్యలు
5. సంస్థ ఐక్యతకు భంగం కలిగించే చర్యలు

### ఆర్టికల్ – 5 : ఫిర్యాదు నమోదు విధానం

1. ఫిర్యాదు లిఖితపూర్వకంగా మాత్రమే స్వీకరించబడుతుంది.
2. ఫిర్యాదులో “ఫిర్యాదుదారుడి వివరాలు, ఆరోపణల స్వభావం” ఆధారాలు (ఉంటే) తప్పనిసరి.
3. అనామక (Anonymous) ఫిర్యాదులు సాధారణంగా స్వీకరించబడవు.

### ఆర్టికల్ – 6 : ప్రాథమిక పరిశీలన

1. ఫిర్యాదు అందిన 7 రోజులలోపు ప్రాథమిక పరిశీలన చేయాలి.
2. ఆరోపణలకు ప్రాథమిక ఆధారం లేకపోతే ఫిర్యాదును కొట్టివేయవచ్చు.
3. అవసరమైతే విచారణకు ముందు మధ్యవర్తిత్వ ప్రయత్నం చేయవచ్చు.

**ఆర్టికల్ – 7 : విచారణ విధానం**

1. ఆరోపణలపై సంబంధిత సభ్యునికి షోకాజ్ నోటీసు ఇవ్వాలి.
2. సభ్యునికి తన వాదన వినిపించే అవకాశం ఇవ్వాలి.
3. విచారణ రాతపూర్వకంగా నమోదు చేయాలి.
4. సహజ న్యాయ సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి.

**ఆర్టికల్ – 8 : తాత్కాలిక చర్యలు**

1. విచారణ కొనసాగుతున్న సమయంలో అవసరమైతే పదవి నుంచి తాత్కాలిక తొలగింపు కార్యకలాపాలపై పరిమితి విధించవచ్చు.
2. ఇది శిక్షగా కాకుండా జాగ్రత్త చర్యగా మాత్రమే పరిగణించాలి.

**ఆర్టికల్ – 9 : శిక్షా నిర్ణయాలు విచారణ అనంతరం కమిటీ ఈ చర్యలను సూచించవచ్చు:**

1. హెచ్చరిక
2. లిఖితపూర్వక మందలింపు
3. పదవి నుండి తొలగింపు
4. సభ్యత్వ సస్పెన్షన్
5. సభ్యత్వ రద్దు శిక్ష తీవ్రత ఆరోపణల స్వభావాన్ని బట్టి ఉంటుంది.

**ఆర్టికల్ – 10 : ఆమోదం & అమలు**

1. కమిటీ సిఫార్సులను రాష్ట్ర స్థాయి కమిటీ ఆమోదించాలి.
2. అత్యవసర సందర్భాల్లో కమిటీ నిర్ణయం తక్షణమే అమలులోకి రావచ్చు.
3. తుది నిర్ణయం రాతపూర్వకంగా తెలియజేయాలి.

**ఆర్టికల్ – 11 : అప్పీల్ (Appeal) హక్కు**

1. శిక్ష పొందిన సభ్యుడికి 15 రోజుల్లో అప్పీల్ చేసే హక్కు ఉంటుంది.
2. అప్పీల్‌ను ప్రత్యేక అప్పీల్ కమిటీ లేదా మహాసభ పరిశీలిస్తుంది.
3. అప్పీల్‌పై తీసుకున్న నిర్ణయం తుది నిర్ణయంగా ఉంటుంది.

**ఆర్టికల్ – 12 : గోప్యత & గౌరవం**

1. విచారణ ప్రక్రియ గోప్యంగా నిర్వహించాలి.
2. సంబంధిత సభ్యుల గౌరవానికి భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
3. మీడియా లేదా ప్రజా వేదికల్లో విచారణ వివరాలు వెల్లడించరాదు.

**“క్రమశిక్షణ శిక్ష కోసం కాదు – సంస్థ గౌరవం, ఉద్యమ విశ్వసనీయత కోసం.**

**XI- Executive Committee**

- శాశ్వత చైర్మన్ మరియు వ్యవస్థాపక అధ్యక్షులు– టి. చిరంజీవులు
- వైస్ ఛైర్మన్స్ – 2
- గౌరవ సలహా దారులు – అవసరాన్ని బట్టి నియమించు కోవచ్చును
- జనరల్ సెక్రటరీ – 1
- జాయింట్ సెక్రటరీలు – 2
- స్టేట్ కోఆర్డినేటర్స్–10 (1. శిక్షణ, 2. మీడియా మరియు అధికార ప్రతినిధి, 3. నిధుల సమీకరణ, 4. వివిధ జిల్లాలో సమావేశాల నిర్వహణ, 5. మహిళా, 6. ఉద్యోగ, 7. కల్చరల్, 8. లీగల్ మొ॥)
- రీజినల్ కోఆర్డినేటర్స్– పాత 10 ఉమ్మడి జిల్లా కొకరు– వీరు పోస్ట్ రీత్యా EC మెంబెర్స్
- ట్రెజరర్ – 1
- ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు – గరిష్టంగా 50 మంది

**XII. సంస్థ రద్దు & సవరణలు**

సంస్థ రద్దు నిర్ణయం మహాసభ ద్వారానే తీసుకోవాలి, నిబంధనావళిలో మార్పులు, చేర్పులు చేయడానికి మహాసభ ఆమోదం తప్పనిసరి.

# BCIF కార్యవర్గము

**Founder & Chairman : T. Chiranjeevulu ( IAS Retd )**
Vice Chairman : Prof G. Benerjee
Secretary : Dr. A. Srinivas Goud
Joint Secretary : Dr. Kurapathi Ramesh
Treasurer : D. Rama Chary
Advisor (Political) : Prof. Vijay Babu
Advisor (Planning) : Konatham Krishna

## State Coordinators

1. **Prof. Veera Swamy**
   Institution Building, Trainning & Reginoal Co-ordinator (Warangal)
   Cell: 98498 67032
2. **Sri Sudhagoni Ramesh Goud**
   Finance & Reginoal Co-ordinator (MBNR)
   Cell: 95733 79005
3. **Sri N. Chandra Shekar**
   State Co-ordinator & Reginoal Co-ordinator (NLG)
   Cell: 99496 98799
4. **Sri V. Kondal Goud**
   RangaReddy Dist Regional Coordinator
   Cell: 63048 98897
5. **Sri Ippanapalli Sambaiha**
   Karimnagar Regional Cordinator
   Cell: 94405 24566
6. **Sri Avaru Venu**
   Publicity and Compaign
   Cell: 90007 70884
7. **Sri Yerramadha Venkanna**
   Culture and Public Relations.
   Cell: 73825 57788
8. **Sri Karnati Manohar**
   Discipline and Grievence Redressal
   Cell: 95539 77547
9. **Sri Chenna Srikanth**
   Spokes Person and Media
   Cell: 70369 88999
10. **Smt Shobha Rani Goud**
    Women Wing
    Cell: 77308 84414
11. **Sri Lingesh Yadav**
    Youth Wing and Social Media
    Cell: 90141 29191




SCAN FOR SOCIAL HANDLES